# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 81 ప్రకాశం, శనివారం 20- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### - మేకల శ్రీనివాసులు (ఏపీటీఎఫ్ పావురం మండల శాఖ అధ్యక్షుడు)



**పామూరు, డిసెంబర్ 19, క్రైం కౌంటర్** ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన వైద్య ఖర్చుల బిల్లులు గత 9 నెలలుగా జమలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పెండింగ్‌లో ఉన్న అన్ని మెడికల్ బిల్లులను నగదు రూపంలో వెంటనే మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ పామూరు మండల శాఖ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా మస్తాన్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా గత ప్రభుత్వ విధానాలలో ఎలాంటి మార్పులు చేయకపోవడం వల్ల పలు రకాల బిల్లులు తీవ్రంగా ఆలస్యమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన ఉపాధ్యాయులకు 13 నెలలుగా గ్రాడ్యుటీ చెల్లించడం లేదని, 16 నెలలుగా ఎన్కాష్మెంట్ బిల్లులు నిలిచిపోయాయని, అలాగే చనిపోయిన ఉపాధ్యాయుల ఎక్స్‌గ్రేషియా బిల్లులు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కలగజేసుకొని ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు, డిఏ బకాయిలు, పిఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉపాధ్యాయుల ఆశలు ప్రస్తుతం అడియాశలుగా మారాయని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక ఇబ్బందులపై చర్చించేందుకు ఆదివారం కనిగిరిలో నిర్వహించనున్న జోనల్ సమావేశంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ముఖం చూపించలేక కూటమి నేతల ఎదురుదాడి

### వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పత్రాలను వైసీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్‌కు అందించడంతో కూటమి నేతల వెన్నులో వణుకు పుడుతోందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ సంతకాల సేకరణతో ప్రజాభిప్రాయం కూటమి సర్కార్ నిర్ణయానికి ఎంతగా వ్యతిరేకంగా ఉందో ఈ సంతకాల సేకరణతో స్పష్టమైందని,అందుకే ముఖం చూపించుకోలేని కూటమి పార్టీల నేతలు జగన్ ను ఎదురుదాడికి దిగుతున్నారని ఆయన విమర్శించారు.వైయస్ జగన్ పై ఎదురుదాడి చేస్తే ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోలేరని చేసిన తప్పును ఒప్పుకొంటేనే రాష్ట్ర ఓటర్లు శాంతిస్తారని ఆయన సూచించారు.మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణ కుంభకోణం జగన్ బయటకు తీసుకొస్తే ఇక ప్రజలకు ముఖం చూపించలేమన్న ఉద్దేశంతోనే కూటమి నేతలు ఎదురుదాడికి దిగి తప్పించుకోవచ్చని భావిస్తున్నారని ఆయన విమర్శించారు.జగన్ పై ఎదురుదాడి చేసి ప్రజల ప్రకోపం నుంచి తప్పించుకోవచ్చని కూటమి నేతలు భావిస్తే అది భ్రమే అవుతుందన్నారు.జగన్ ఏం చేశారు అని కూటమి నేతలు పదే పదే విమర్శలు చేస్తున్నారని,తమ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఏం చేశారో ఎలాంటి ఘనతలు సాధించారో ప్రజలు గుర్తించారని తెలిపారు.కానీ కూటమి నేతలు ఇంకా గుర్తించకపోవడం శోచనీయమన్నారు.ఐదేళ్లు పాలించిన జగన్ ను పదే పదే ఏ సాధించారు అని ప్రశ్నించే కూటమి నేతలు టీడీపీ అధికారంలో ఉన్న పద్నాలుగేళ్ల కాలంలో ఏం సాధించారో చెబితే బాగుంటుందని ఆయన హితవుపలికారు.టిడిపి సూపర్ సిక్స్ నమ్మి మోసపోయిన ఏపీ ప్రజలు ఆశలన్నీ వైసిపి పైనే పెట్టుకున్నారని ఆయన తెలిపారు.కూటమి సర్కార్ పథకాలు పేర్లు మార్చడం తప్ప ఇప్పటి వరకు చేసిందేమో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు....

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం డి డిఎల్. రమేష్



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రమేష్ హామీ ఇచ్చారు. స్టేట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (సామ్నా) గుంటూరు జిల్లా నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలసి, జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.

నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా, సామ్నా నూతన కమిటీ సభ్యులను ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎన్. మీరా, కార్యదర్శి రాంబాబు డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రమేష్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సామ్నా గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెన్నపూస దశరథ రామిరెడ్డి, కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఆర్. రఘునాథరెడ్డి, మౌలాలి, సంయుక్త కార్యదర్శి వహీద్ భాషా, ఈసీ సభ్యులు ఎం. శ్రీనివాసరావు, బాలాజీ సింగ్, అందల హృదయ రాజు తదితరులనుఅభినందించారు. జర్నలిస్టులు ప్రజలు %-% ప్రభుత్వానికి మధ్య వారధులుగా వ్యవహరిస్తూ, మరుగున పడిన ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని నూతన కమిటీని కోరారు. ఈ సమావేశంలో సామ్నా నూతన కమిటీ సభ్యులు, త్వరలో జరగనున్న అక్రిడేషన్ కమిటీలో సామ్నాకు ప్రాతినిధ్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, స్థలాలు పొందిన వారికి గృహ నిర్మాణ అనుమతులు, హెల్త్ కార్డులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిప్యూటీ డైరెక్టర్‌ను కోరారు. దీనికి స్పందించిన డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రమేష్, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా శాఖ పరంగా అవసరమైన చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు సిటీ అధ్యక్షుడు వెంకయ్య, కార్యదర్శి కార్తీక్ రెడ్డి, జర్నలిస్టులు ఖలీల్, స్టాలిన్‌తో పాటు వివిధ పత్రికల ఎడిటర్లు, పబ్లిషర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలెస్ ఖర్చుపై జగన్ అసత్యాలు చెబుతున్నారని ఆరోపణ

**క్రైం కౌంటర్ న్యూస్ , డిసెంబర్ 19** జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.అధికారంలోకి వస్త మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు. దేశ రాజకీయాల్లో ఎంతో సీనియరైన, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఏకవచనంతో సంబోధించడం, చంద్రబాబు గారి మాటలు విన్న కలెక్టర్లు తలలు బండకేసి బాదుకోవాలి అంటూ అభ్యంతర వ్యాఖ్యానాలు చేయడం తీవ్ర ఆక్షేపణీయం. రుషికొండ ప్యాలెస్ కోసం రూ.453 కోట్లు ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడా మొత్తం రూ.240 కోట్లేనని బుకాయించడం ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. రూ.7 కోట్ల ఆదాయం వచ్చే టూరిజం భవనాలను వైసీపీ హయాంలో కూలగొట్టారు. ప్రత్యేకంగా తన కుటుంబం కోసం ప్యాలెస్ కట్టుకోవడానికి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకు ప్రశ్చాతాపం చెందకుండా రుషికొండ ప్యాలెస్ బ్రహ్మాండమైన భవనం, విశాఖకు తలమానికం ప్రత్యేక ఆకర్షణ అంటూ గొప్పలు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి లింగ సముద్రం,**పశు ఆరోగ్య శిబిరం -రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ,రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆర్థిక సహకారంతో వెంగలాపురంలో శుక్రవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమానికి పశు గణాబివృద్ధి ముఖ్య కార్య నిర్వహణ అధికారి డాక్టర్ మురళి కృష్ణ హాజరై వారి సంస్థ ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఉచితంగా గర్భకోశ వ్యాధులు నివారణకు పశు వైద్యశిబిరాలు నిర్వహింస్తున్నామని తెలియజేసారు, లింగ నిర్ధారిత వీర్యాన్ని వినియోగంవలన 90 శాతం ఆడ దూడలు పుడతాయని ఒక ఇంజక్షన్ రూ150 లు పశుపోశకులు ఉపయోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వి వి పాలెం సహయ సంచాలకులు డాక్టర్ ఇ చెన్నకేశవులు పశువులలో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలనుగురించితెలియజేసారు .లింగసముద్రం మండల పశు వైద్యులు డాక్టర్ సుబ్రమణ్యం , పోకూరు పశు వైద్యులు డాక్టర్ సుధాకర్ పశువులను పరీక్షించి ఖనిజ లవణాల మిశ్రమము, లివర్ టానిక్ మందులనుపంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వెంగళా పురం పాడి రైతులు, సన్న జీవాల రైతులు , రైతు సేవా కేంద్రం పశు సంవర్ధక శాఖ సహాయకులు వినోద్ కుమార్, కిరణ్, రమేష్, చౌదయ్య, పాండు రంగారావు,తిరుణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## లోకేష్ ను కలిసిన మలిశెట్టి కుటుంబ సభ్యులు



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,**కావలితెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను గురువారం కుటుంబ సమేతంగా కలిశారు మలిశెట్టి పెద్ద కుమార్తె వివాహం జరిగిన సమయంలో లోకేష్ వివాహానికి హాజరు కాలేకపోవడంతో గురువారం ఉండవల్లి లోని తన నివాసానికి పిలిచి అభినందనలను తెలియ జేశారు..

## పల్స్ పోలియో పోస్టర్ ఆవిష్కరణ..ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**సబ్ కలెక్టర్ కార్యాలయంలో పల్స్ పోలియో పోస్టర్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని, సమీపంలోని పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకువెళ్లాలని సూచించారు. కందుకూరు నియోజకవర్గాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ పి రమేష్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పి .బ్యూలా గ్రేస్, పి. స్టెల్లా కారుణ్య, పీహెచ్ఎన్ ఐ.పద్మావతి పాల్గొన్నారు.

